# పద్మవ్యూహం

"ఆనందతీర్థ"

"రూము ఖాళీ అయింది సార్" అన్నాడు అతడు. నాకు జీవం వచ్చినంత సంతోషం అయింది. "సరే ఇప్పుడే వెడదాం పద" అని అతన్ని వెంటబెట్టుకొని వెళ్లాను.

ఏదో రెండు మూడు మలుపులు తిరిగి ఒక ఇరుకుగా ఉన్న వీధిలోకి తీసుకెళ్లాడు. ఖాళీ అయిన రూము దగ్గరకు వెళ్లాం. అప్పటికే చీకటి పడింది. దగ్గ రెక్కడా మునిసిపాలిటీ దీపం లేదు. అతడు సరాసరి ఇంట్లో కెళ్లి ఒక లాంతరు పట్టుకొచ్చాడు.

రూము ముందు కప్పు వుంది. పెంకులతో వేసిన పై కప్పు తలకు రాచుకునేట్టు తగ్గులో వున్నా, గదేమో విశాలంగా ఉంది. అంతకంటే వచ్చినది ఒక టేమిటంటే వీధికేసి ఒక పెద్ద కిటికీ వుంది. ఆ కిటికీ గుండా చల్లగా గాలి వీస్తోంది. ఏమయినా కాని ఆ గది దక్కించుకోవా లనిపించింది.

"అద్దె ఎంత?" అని ప్రశ్నించాను.

"పది రూపాయలు" అన్నా డతను.

నా చెవులు నేను నమ్మలేకపోయాను. వీధివేపుగా ఉన్న గది. ఒకరితో సంబంధం లేదు. విశాలంగా ఉంది. పైగా బాగా గాలీ వెలుతురూ వచ్చేందుకు పెద్ద కిటికీ వుంది — ఇన్ని అనుకూలా లున్న గదికి అద్దె ఏ ఇరవై రూపాయలో వుంటుం దనుకున్నాను. కానీ పది రూపాయ లనేసరికి నాకు ఆశ్చర్యమై మళ్లీ "ఎంత" అనడిగాను. అతడు అదే జవాబిచ్చాడు. సరే ఒప్పుకున్నాను. మిత్రుని గదిలోంచి సామాను తీసుకొచ్చి ఆ రాత్రే అక్కడ చేరిపోయాను.

ఉదయం లేచి లాంతరూ అవీ కొనుక్కురావచ్చని — భోజనానికి వెళ్లినపుడు ఒక మైనపు వత్తి పట్టుకొచ్చాను. పుస్తకాలు పెట్టె జోళ్లూ అన్నీ సర్ది పడుకొనే వేళకు బాగా ఆలస్య మయింది.

పడుకోబోతుంటే వరండాలో ఆ ఇంటి ముసలాడు తెరపి లేకుండా దగ్గడం మొదలెట్టాడు. అయిదు నిమిషాలు గడిచాక ఆ ముసలాడు 'సార్' అని పిలిచాడు. నేను బయటి కెళ్లి కూచున్నాను.

ఉదయాన స్నానానికి నీళ్లు తెచ్చి పోయడం, చెత్త చిమ్మడం మొదలయిన పనుల కంతా ఒక పని మనిషిని ఏర్పాటు చేశా నన్నాడు ఆ ముసలాడు.

ఆ దగ్గును విని విని అసహ్యించుకొంటున్న నాకు ఆ మాట వినడంతోటే అతడిపై నొక సదభిప్రాయం ఏర్పడ్డది. నేను చెప్పనైనా చెప్పలేదు. తనంతట తానే తెలుసుకొని సదుపాయా లన్నీ ఏర్పరుస్తున్నాడని అతనికి కృతజ్ఞతలు తెలుపుకొన్నాను.

సరే కాసేపు అవీ ఇవీ మాట్లాడుకొంటూ కూచున్నాము. తర్వాత నేను లేచిపోయి గదిలో పడుకొన్నాను. ఎదురుగుండావే కిటికీ వుంది. పడుకొని కిటికీలో చూస్తూవుంటే ఆకాశం, నక్షత్రాలు కంటి కింపుగా అవుపిస్తున్నాయి. అప్పు డప్పుడు చల్లగా గాలి వీస్తూవుంది. "నిజంగా నే నిచ్చే పది రూపాయలు ఆ ఒక్క కిటికీకే ఇవ్వచ్చు" నని మనసులో అనుకొన్నాను. "ఎప్పు డెప్పుడు తెల్లారుతుంది. వెలుతురులో ఆ కిటికీని చూస్తాను" అని ఏవేవో వూహించుకొంటూ పడుకొన్నాను.

భోజనానికని, సామాను మార్చడానికని రెండు మూడుసార్లు తిరిగి రావడంచేత బాగా అలసిపోయిన శరీరానికి చల్లని గాలి సోకుతూవుంటే అప్పుడే కునుకు పట్టింది.

ఇంకా పూర్తిగా కునుకు పట్టకముందే ఆ కిటికీ గుండా ఏదో ఒక ఆలాపన వినిపించింది. ఒకటి రెండు నిముషాలు అలానే పడుకొన్నాను. పాటలేదు పాడులేదు. శ్రుతిలేదు శూన్యంలేదు. ఒట్టి ఆలాపన. అది వెర్రి మొర్రిగా వుంది క్షణ క్షణమూ స్థాయి హెచ్చుతూ వుంది. ఇక పడుకోలేకపోయాను. లేచి కూచొన్నాను. కిటికీగుండా వెలుపలికి చూచాను. కళ్లు పొడుచుకొంటే కనిపించదు. కటిక చీకటి. టార్చి అయినా వుంటే వేసి చూచివుందును. అది లేదాయె. ఆ ఆలాపనేమో క్షణక్షణమూ దుర్భరంగా పెరిగిపోతూవుంది. చాల కంగారుగా అగ్గిపుల్ల గీచి మైనపువత్తి ముట్టించాను. నా కంగారు కాకపోతే గదిలో దీపం అంటిస్తే బయటేమవుపిస్తుంది? దీపం అంటించక ముందయినా ఏదో మసక మసకగా అర్థంలేని నీడలగుపిస్తూ వుండేవి. దీపం అంటించడంతో అవి కూడా అవుపడక పోయాయి.

ఆ ఆలాపనేమో అధికమవుతూనే వుంది.

'ఓ భగవాన్!! ఆ ఆలాపనే కాదు... ఎవరో శంఖం కూడా వాయించడం మొదలెట్టారు. ఆ ఆలాపనను మించిపోయే శంఖనాదం. నన్ను హడలెత్తించింది. అంతవరకూ వాకిలి తెరిచి చూద్దామనుకొంటున్న నాకు ఆ కాస్త ధైర్యం జారుకొంది. వరండాలో ముసలాడైనా వున్నాడేమో అనుకొంటే అతడి దగ్గు కూడా వినిపించలేదు. ముందు అసహ్యమనిపించిన అతడి దగ్గు అపుడు వినిపించి వుంటే నాకెంతో సంతోషమయ్యేది.

ఇంత భయం నాలో పెరగడానికి కారణం లేక పోలేదు. అది పట్నం. అందులో పద్మవ్యూహంలో ఎక్కడోవచ్చి చిక్కొన్నట్టు ఇరుకైన సందు. పైగా చీకటి.

కాసేపటికి ఒక బిడ్డ గొంతు విప్పి ఏడవటం మొదలెట్టింది.

కొన్ని నిముషాలలో పెద్ద గోల ప్రారంభమయింది. చాలామంది జనమూగారు. టార్చిలైట్లు వెలుగుతున్నాయి.

దాన్నంతా చూచి నాకు కాస్త ధైర్యం వచ్చింది. వాకిలి తెరచి వీధిలోకి వెళ్లాను.

ఆ టార్చిలైట్ల మధ్య అరాకొరగా ఒక సగం కాలిపోయిన సత్రం కనిపించింది. అందులోంచే ఈ గోలంతా వచ్చిందని వాళ్ల మాటల్నిబట్టి తెలుసుకొన్నాను. అక్కడెవడో కళాకారు డొక డున్నాడు. అతడు తిక్కరేగినపుడల్లా సంగీతాభ్యాసం మొదలెడ్తాడని తెలిసింది. మరో ప్రక్కన ఒక సన్యాసి వుంటున్నాడని, వాడిదే ఆ శంఖానాదమని తెలిసింది. ఇంకొక మూలలో ఒక బిచ్చకత్తె వుందని, దాని బిడ్డ ఈ గోలకి మేలుకొందని వూహించాను.

కాసేపటికి జనం పలచబడ్డారు. నేను కూడా వెళ్లి గదిలో పడుకొన్నాను. గంట రెండయింది.

ఆ తర్వాత నిద్రరాలేదు. బాగా తెల్లారింది. ఆ కిటికీ గుండా చూచాను. ఎట్టయెదుటే ఆ సత్రం వుంది. ఒక రిద్దరూ బొగ్గు నమిలి పళ్లు తోముకొంటున్నారు. కొందరు ఇంకా ముసుగు బిగతన్ని నిద్ర పోతున్నారు. మరికొందరు ఆవులించుకొంటూ సిరెండలో రోగిష్టులల్లే కూచొన్నారు. ఒక రిద్దరు బీడీలు కాల్చుకొంటూ కూచొన్నారు.

"ఏం కిటికీరా బాబు" అనిపించింది నాకు. వెధవ కిటికీ ఎందుకు వుందిది? ఇది లేకపోతే ఎంతో బావుండుననుకొన్నాను. ఈ కిటికీ దొక పెద్ద సమస్యయి కూచొంది. ఆలోచించుకొంటూవుంటే పనిమనిషి కాబోలు నీళ్లు పట్టుకొచ్చింది. చెత్త చిమ్మి వెళ్లిపోబోతూ, "బాబుగారి కేమయినా పనుంటే ఒక కేకేయండి. ఇదుగో ఈ సత్రంలోనే వుంటా" నంటూ ఆ సత్రంలోకి వెళ్లిపోయింది. నా గుండె జల్లుమంది. ఈ పనిమనిషితో పాటు ఆ సత్రంతో నాకేదో భయంకరమైన సంబంధం ఏర్పడిపోయిం దేమిరా భగవంతుడా అని భయమేసింది నాకు.

ఇంతకీ రాత్రి జరిగిన గొడవేమిటో పూర్తిగా తెలీలేదు.

మధ్యాహ్నం భోజనానికి పోయొచ్చిన తర్వాత ఆ ఇంటి ముసలాణ్ణడిగాను.

అతడు దగ్గుతూ తెరపి దొరికినపుడల్లా ఆ సత్రంవేపు చేతులు చూపెడ్తూ ఇలా చెప్పాడు:

"ఇదుగో సార్! ఆ ఉత్తరంవేపు ఒక బైరాగి వున్నాడు. ఆ రెండు దూలాల మధ్య వున్నచోటు అతడిదట. తాను రాచుకొనే విభూతిలో అప్పు

(మిగతా 61 వ పేజీలో)

పంపే మార్గం లేదు. స్నేహితుల్ని అడిగితే ఇచ్చే నమ్మకం లేదు. తను డబ్బు విషయంలో తెలిసినాక యింతగా ఎప్పుడూ యిబ్బంది పడలేదు. ఆఖరికి నాన్నను కూడా ఒత్తిడి చెయ్యలేదు. ఆయనే తొందరపడుతో వారం ముందే మణిఆర్డరు చేసేవారు. ఇక యిప్పుడా ధైర్యం లేదు. మామయ్యకు రాస్తే! వరకట్నం తను తీసుకోలేదు—ఒక ఆదర్శంమీద. మరి యిప్పుడు తీసుకుంటే అదేమవుతుంది? తనే ఆదర్శం మీద వివాహం చేసుకున్నాడో, ఆ ఆదర్శం భగ్నమై పోతుందా మనిషి. ఏమైనా, ఎవరినీ అడగ కూడదు, అనుకున్నాడు శేషగిరి. అప్పటికే తీరని సమస్యలతో తల క్రుంగిపోయింది. జీవితమంతా యిలా గడిస్తే, యిక జీవించే ప్రయోజన మేమిటో బోధ పడలేదు.

యాభై రూపాయలు పట్టుకొని, రాంమేటు శంకరంతో చెప్పి, రైలెక్కాడు శంకరం. "ఎక్కడికి వెడుతున్నావ్" అన్నాడు.

"మనస్సేమీ బాగులేదు. అలా దక్షిణాదికి వెళ్ళి వస్తాను" అన్నాడు శేషగిరి.

మైసూరులో రెండు రోజులాగాడు. అక్కడి ప్రకృతి సౌందర్యం, నాగరిక విలాసం, స్వచ్ఛమైన ప్రజల నడవడి శేషగిరికి మనశ్శాంతి నివ్వలేకపోయినయ్. జలపాత సౌందర్యం ఆహ్లాదకరంగా కాక గభీరమైన జీవితపు లోతుల్ని, భయంకరమైన భవిష్యత్తును సూచిస్తోనట్టు కనబడింది.

కన్యాకుమారిలో రెండు రోజు లుండిపోయాడు. సూర్యాస్తమయ సంధ్య శేషగిరిలో ఏ మార్పునూ కలిగించలేకపోయింది. అనంతమైన మహా సముద్ర త్రయంలో, అగ్ని గోళంలా మునుగుతోన్న సూర్య బింబం, వివిధ సమస్యల్లో పడి వాటి బరువుకి మునిగి పోతోన్న తన మనస్సుకి సరిపోల్చబడుతుం దనుకున్నాడు శేషగిరి.

దక్షిణ యాత్ర పూర్తయి అయిపోయింది. దగ్గరున్న డబ్బు కూడా దాదాపు ఖర్చైపోయింది. రైలు ఖర్చులకు సరిపెట్టుకొని, మద్రాసు చేరు కున్నాడు.

రాగానే శంకరం అడిగాడు, "నీ ఆరోగ్యం ఏమో గాని, ఏమిటి యిల్లా చిక్కిపోయ్యావ్, యీ వారం రోజుల్లో!"

చిరునవ్వు నవ్వి, "దానికేం గాని, నేను యింటికి వెళ్తున్నాను. ఏమైనా ఉత్తరాలు వస్తే నా దగ్గరికి తిప్పి పంపివేయ్"

ఒకసారి దృఢంగా నిశ్చయించుకున్నాక, మరెవ్వరు చెప్పినా వినడని, శంకరానికి అనుభవం.

ఆవేళ సాయంత్రం సామానూ పూర్తిగా సర్దుకుని శంకరం దగ్గిర పది రూపాయలు పుచ్చుకుని రాజ మండ్రికి టిక్కెట్టు కొన్నాడు. రైలెక్కిన తర్వాత స్పష్టంగా, గట్టిగా నిట్టూర్చాడు శేషగిరి.

(సశేషం)

# జవాబులు

(39 వ పేజీ తరువాయి)

సుగుణ, శ్రీకాకుళం

"ఇటు ప్రక్క సంక్రాంతికి సంక్రాంద్, భోగికి లోఢీ అంటారు. ఈ పండుగ మన ప్రక్క ఉన్నంత సరదాగా ఇక్కడ ఉండదు. అయినా ఇక్కడి లోఢీ గురించి రాస్తున్నాను. తమాషాగా ఉంటుంది లెండి.

"మేము ఢిల్లీలో ఉన్నప్పుడు ఇటువంటి ఆచారాలా, వేడుకలా చూడలేదు. ఇక్కడికొచ్చిన తర వాత మాకు మిల్లు ఒక ఊరు. మిల్లు క్వార్టర్సులో బంధువులూ, స్నేహితులూ, అందరూ పంజాబీ, హిందీ కుటుంబాలే అయినా అన్నిటికీ పిలుస్తారు.

"మొన్న లోఢీనాడు చాలామంది లోఢీ చేసు కుంటాము రమ్మని పిలిచేరు. ఏమిటి చేస్తారో సరిగ్గా తెలియదు. అయినా వెళ్ళేము. ఈ లోఢీ కొడుకు పుట్టే ఆ సంవత్సరం జరుపుకుంటారుట. చాలామంది స్త్రీలు వచ్చేరు. ఒకామె డోలు వాయిస్తుంటే ఇంకో ఆమె డోలుమీద స్పూనుతో కొట్టి పాటలు అందరూ కలసి పాడుతున్నారు. ఈ పాటలు హోళీ, లోఢీ— ఇలా అన్నిటికీ ప్రత్యేకించి ఉంటాయి. వీళ్ళు పాడు తుంటే ఒక్కొక్కరు వరుసగా గజ్జెలు కట్టి నాట్యం చేసేరు. అలా నాట్యం చేస్తుంటే నాట్యం చేసే ఆమెకి మిగతా స్త్రీలు (ఇష్ట మున్నవారు) చిల్లర డబ్బులు దిగతుడిచి ఇంటామెకి ఇస్తారు. ఈ పాటలు మొదలుపెట్టే ముందు మనలాగే భోగి మంట వేస్తారు. ఇది కాల్తుంటే పాటలూ, నాట్యాలూ చేస్తారు. మాకు ఈ పాటలు అర్థమయినా, పాట రాక మొద్దుల్లాగ అందరి మొహాలూ చూస్తూ కూర్చున్నాము. హోళీకి మటుకు రంగులు పూసి మాచేత కూడా నాట్యం చేయించేరు. నాట్యం చేయందే వదలరు. బలవంతంగా కాళ్ళు ఒకరు, చేతు లొకరు పట్టుకొని గజ్జెలు కట్టేస్తారు. ఈ పాటలూ, నాట్యాలూ హోళీకి మగవాళ్ళు వేరే ఒక గ్రూపు. వాళ్ళూ చెయ్యాలిసిందే. ప్రతి ఫంక్షనుకీ స్త్రీల పాటలు ఉంటాయి. అన్నట్టు లోఢీ గురించి చెప్తూ హోళీలోకి వచ్చేశాను. లోఢీనాడు ఈ పాటలూ అవి అంద రిళ్ళల్లో అయేయి. వాళ్ళ వాయిన మేమి టంటే వండు మొక్కజొన్న పొత్తులతో చేసిన పేలాలు, మన ప్రక్క "జీళ్ళు" అంటారు. పంచదార నువ్వులూ కలిపి చేసినవి. వీటికి ఇక్కడ రేవిడీ అంటారు. రేవిడీ, వేరుశనగ కాయలు, అరటిపళ్ళు, కమలాపళ్ళు, బెల్లం, అక్రూట్, కిస్‌మిస్, పిస్తా మొదలగువి డ్రై ఫ్రూట్సు ఇస్తారు. ఇవన్నీ వాళ్ళ శక్త్యనుసారంగా ఇస్తారు. మొక్కజొన్న పేలాలు మటుకు తప్పకుండా ఇస్తారు.

ఈ పాటలు మా చెల్లెళ్ళకి వచ్చేయి. మాకూ ఎప్ప టికేనా వస్తా యనుకుంటాను. "నయాసాల్ ముబారక్ హో"

హిస్సార్ కబుర్లు అయిపోయాయి. యిక కలకత్తా కబుర్లు చెప్పాలి. కలకత్తాలో మీకు మన ఫ్రెండ్స్ చాలామంది తటస్థపడతారు.

# దొంగను పట్టాలంటే

పుస్తకాలు అమ్మే ఒక ఆసామీ ఒక యిల్లాలికి తన వద్ద నున్న పుస్తకాల పేర్లు వల్లించి చూపుతూ ఒక పుస్తకం తీసి యిలా అన్నాడు:

"ఈ పుస్తకం మీకు తప్పకుండా నచ్చుతుంది. దీనిపేరు "ఇల్లు చేరని మగనికి కావలసిన నూరు వంకలు".

"అయితే యీ పుస్తకం నాకు నచ్చుతుందని నీ వెలా తెలుసుకున్నావు?" అం దా మె కోపంతో.

"మీ వారు ప్రొద్దుట రైలు స్టేషన్లో కనుపించారు. ఆయన ఈ పుస్తకం ఒకటి తీసుకున్నారు" అన్నా డతడు.

# పద్మవ్యూహం

(12 వ పేజీ తరువాయి)

డప్పుడూ రాజ్యానికి పొలిమేరలుకూడా గీస్తూ వుంటాడు. దాన్ని దాటి ఎవరూ రాకూడదని హెచ్చరిస్తుంటాడు. అతడి ఆస్తల్లా రెండు చినిగిన గుడ్డలు. ఒక భిక్షాపాత్ర. పెద్ద సైజు అమృతాంజనం కాళీ డబ్బి. అందులోనే విభూతి వేసుకొంటూంటాడు. ఒక రుద్రాక్షమాల. ఒక శంఖం.

"ఇహ దక్షిణంవేపు ఒక కళాకారుడున్నాడు సార్! అతడు సినిమాలో చేరాలట. పాటలు నేర్చుకొంటుంటాడు. మధ్య నొక బిడ్డతల్లి బిచ్చకత్తె వుంది. దాని కూతురే మనింట్లో పని చేసేది.

రాత్రొక కుంటోడువచ్చి పడుకొంటాడు. అదిగో చూడండి సార్! అక్కడున్న ముసలిది. వీళ్ళందరూ తెచ్చే భిక్షంలో భిక్షం వేయించుకొని జీవిస్తూవుంది. రోజూ చావుకని ఎదురు చూస్తుంది కాని రాలేదు."

"ఇంతకీ రాత్రి జరిగిందేమిటి?" అన్నాను. అడుగో ఆ కళాకారుడు గొంతెత్తి పాడాడు. ఉత్తరంవేపు నున్న సన్యాసి సమాధి చెదిరిందట కోపంతో శంఖం పట్టాడు. ఈ రెండూ కలిసి నిద్రపోతున్న బిడ్డని మేల్కొల్పింది. జనం మూగింది. మనింట్లో పని పనిమనిషి చూడండి. దాని....కోసం...." ఆ కుర్రాడికి పెద్ద దగ్గొచ్చింది...ఇహముందు చెప్పలేక పోయాడు.

ఈ పద్మవ్యూహంనుంచి బయటపడే తెట్లాగా బాబూ అనిపించింది నాకు.